నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

గురువారం 7 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 7, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 8
PAGES



ములుగు మండలం కొత్తూరులో నీటమునిగిన వరి పంట



వెంకటాపురం(నూగూరు) : వెంకటాపురంలో మిర్చితోటలో చేరిన వరద నీరు

## తుఫాన్‌తో రైతన్న అతలాకుతలం

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో రెండు రోజులుగా వర్షాలు
- నేలవాలిన పత్తి, మిరప పంటలు
- ఓ వైపు చిరుజల్లులు.. పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- చలి తీవ్రతకు గడప దాటని ప్రజలు
- ములుగు జిల్లాలో 57 మి.మీ
- భూపాలపల్లి జిల్లాలో జిల్లాలో 9.3 మి. మీ వర్షపాతం

# ముసురు.. ముంచింది

## నీట మునిగిన పంటలు, తడిసిన ధాన్యం

- లోపలి పేజీల్లో



మంగపేట : చెరుపల్లి శివారుని కల్లంలో వడ్లపై పరదా కప్పుతున్న రైతులు



గోవిందరావుపేట : ధాన్యం రాసులపై టార్పాలిన్ కవర్లు కప్పిన రైతులు

బంగాళాఖాతంలో ఏర్పడిన మిజాగాం తుఫాన్ కారణంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముసురు పడుతున్నది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం సాయంత్రం వరకూ ఎడతెరిపిలేకుండా చిరుజల్లులు కురిశాయి. చేతికొచ్చిన వరి పొలాల్లో నీరు చేరగా, కల్లాల్లో ధాన్యం రాశులు ఉండడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం తగ్గుముఖం పట్టకపోవడంతో రైతులు ధాన్యంపై టార్పాలిన్లు కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు అసలే చలికాలం, అందునా ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతోపాటు చలిగాలులు వీస్తుండడంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. ములుగు జిల్లాలో 57 మి.మీ., భూపాలపల్లి జిల్లాలో జిల్లాలో 9.3 మి. మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు సైతం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

*- జయశంకర్ భూపాలపల్లి/ ములుగు, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)*

---



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్ సాగర్, ఆయా కుల సంఘాల నాయకులు

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

- ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి
- భూపాలపల్లి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వర్ధంతి

7

## పాగాల ప్రజానేత

- జడ్పీ చైర్మన్‌గా, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి సేవలు
- ప్రజలతో మమేకమైన నాయకుడి మృతి పార్టీకి తీరనిలోటు
- సంపత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా, కడియం
- బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో సంతాప సభ
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ

2



సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు పల్లా, కడియం